## జనరల్ స్టడీస్ – జీవశాస్త్రం

**1.** కింది అంశాలను సరిగా జత చేయండి:

| విభాగం – ఎ | విభాగం – బి |
|---|---|
| i) పండ్ల ఉత్పత్తిని పెంచడం | a) రెడ్ రివల్యూషన్ |
| ii) ఎరువుల ఉత్పత్తిని పెంచడం | b) ఎల్లో రివల్యూషన్ |
| iii) నూనెగింజలు, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడం | c) గ్రే రివల్యూషన్ |
| iv) మాంసం ఉత్పత్తిని పెంచడం | d) గోల్డెన్ రివల్యూషన్ |

ఎ) i-d, ii-c, iii-b, iv-a బి) i-b, ii-c, iii-d, iv-a
సి) i-a, ii-d, iii-b, iv-c డి) i-c, ii-d, iii-a, iv-b

**2.** సాధారణంగా క్రెటినిజం, మిక్సోడిమా లాంటి వ్యాధులు మానవుల్లో కింది ఏ హార్మోన్ సక్రమంగా స్రవించకపోవడం వల్ల కనిపిస్తుంటాయి?
ఎ) ఎడ్రినలిన్ బి) థైరాక్సిన్
సి) ఆండ్రోజన్ డి) ప్రొజెస్టిరాన్

**3.** సర్పాల్లో సాధారణంగా కనిపించే కోరలను కింది ఏ దంత రకాల రూపాంతరాలుగా పేర్కొనవచ్చు?
ఎ) కుంతకాలు బి) చర్వణకాలు
సి) రధనికలు డి) అగ్రచర్వణకాలు

**4.** బేరియాట్రిక్ సర్జరీకి సంబంధించి కిందివాటిలో సరైన వాక్యం లేదా వాక్యాలు ఏవి?
i) దీన్ని ఊబకాయుల్లో బరువును తగ్గించడానికి చేసే శస్త్ర చికిత్సల్లో ఒక రకంగా పేర్కొనవచ్చు.
ii) ఈ శస్త్ర చికిత్సలో జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గిస్తారు.
iii) దీనికే లైపోసక్షన్ అనే మరో పేరుంది.
(iv) ఈ శస్త్ర చికిత్స సమయంలో రోగి అన్నవాహికను పూర్తిగా తొలగించి, తద్వారా కేన్సర్‌ను నిరోధించడానికి వైద్యులు కృషి చేస్తారు.
ఎ) i, ii, iii, iv బి) i, iii, iv
సి) iii, iv మాత్రమే డి) i, ii మాత్రమే

**5.** నిర్జలీకరణం, రక్తపోటు తగ్గడం, బరువు కోల్పోవడం లాంటి లక్షణాలు ఉండే 'హైపోనట్రేమియా' అనే వ్యాధికి కింది ఏ పదార్థ లోపాన్ని కారణంగా పేర్కొనవచ్చు?
ఎ) సోడియం బి) అయోడిన్
సి) ఇనుము డి) పొటాషియం

**6.** కిందివాటిలో క్రిటికల్ మూలకాలుగా పేర్కొనదగినవి ఏవి?
i) నత్రజని ii) ఫాస్ఫరస్
iii) పొటాషియం iv) ఇనుము
ఎ) i, iii, iv మాత్రమే బి) i, ii, iii మాత్రమే
సి) ii, iii మాత్రమే డి) i, ii, iii, iv

**7.** శరీరంలోని వివిధ భాగాల్లో ఉన్న పాంజెన్యువులు అనే ప్రమాణాలు ఆయా భాగాల చర్యలను నియంత్రిస్తాయని వివరించిన శాస్త్రవేత్త ఎవరు?
ఎ) లామార్క్ బి) హ్యూగోడీవ్రీస్
సి) చార్లెస్ డార్విన్ డి) పలాంజెనీ

**8.** కొన్ని జంతువుల్లో జీవితకాలంలో ఒకసారి మాత్రమే దంతాలు ఏర్పడతాయి. అలాంటి జంతువులను ఏకవార దంత జీవులు అంటారు. కిందివాటిలో ఏకవార దంతాలు కలిగి ఉండే జీవులు ఏవి?
ఎ) చేపలు బి) సరీసృపాలు
సి) మానవులు డి) డాల్ఫిన్

**9.** ప్రోటీన్ల జీర్ణక్రియ కింది ఏ భాగంలో ప్రారంభమవుతుంది?
ఎ) జీర్ణాశయం బి) చిన్నపేగు
సి) ఆస్యకుహరం డి) పెద్దపేగు

**10.** కింద పేర్కొన్న థైరాక్సిన్ సంబంధిత వైపరీత్యాలను సరైన వాటితో జతపరచండి.

| | |
|---|---|
| i) క్రెటినిజం | a) పెద్దల్లో తక్కువగా ఏర్పడితే |
| ii) మిక్సోడిమా | b) పిల్లల్లో పూర్తిగా ఏర్పడకపోతే |
| iii) గ్రేవ్స్ వ్యాధి | c) ఆహారంలో అయోడిన్ లోపం తలెత్తితే |
| iv) సరళ గాయిటర్ | d) పెద్దల్లో అధికంగా ఏర్పడితే |

ఎ) i-c, ii-a, iii-d, iv-b బి) i-b, ii-a, iii-d, iv-c
సి) i-d, ii-c, iii-b, iv-a డి) i-a, ii-b, iii-c, iv-d

**11.** యుక్త వయసు వరకూ ఉండి, అనంతరం నశించే, టి-లింఫోసైట్ల పరిపక్వతను ప్రేరేపించే హార్మోన్‌ను స్రవించే గ్రంథి ఏది?
ఎ) అధివృక్కగ్రంథి బి) అవటుగ్రంథి
సి) థైమస్ డి) పార్శ్వ అవటుగ్రంథి

**మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ**
pratibhadesk@eenadu.net

★ చెరువుల్లో శైవలాలు, నత్తగుల్లలను నిర్మూలించడానికి ఉపయోగించే రసాయనం ఏది?
ఎ) కాపర్ సల్ఫేట్ బి) సోడియం పెర్‌బోరైట్
సి) పొటాషియం పర్మాంగనేట్ డి) సోడియం హైపోక్లోరేట్ **జ: ఎ**

★ కన్నీటిలో ఉండే ఏ పదార్థం బ్యాక్టీరియాను చంపి, వ్యాధి నిరోధకతను కలిగిస్తుంది?
ఎ) బ్యాక్టీరియోజైమ్ బి) బ్యాక్టీరియోలైసిన్
సి) లైసోజైమ్ డి) ఐసోజైమ్ **జ: సి**

★ ఏ విటమిన్ లోపం వల్ల చర్మం ముడతలు పడుతుంది? రక్తంలో రక్త ఫలకికలు ఎక్కువవుతాయి?
ఎ) విటమిన్ - కె బి) విటమిన్ - ఇ
సి) విటమిన్ - బి12 డి) విటమిన్ - బి6 **జ: బి**

## ప్రతిభ
## గ్రూప్స్ ప్రత్యేకం

# ఏ మొక్కలో మిథ్యాకాండం ఉంటుంది..?



**12.** కింది అధ్యయన శాస్త్రాలు, వాటికి సంబంధించిన జీవులను సరిగా జత చేయండి.

| జాబితా – ఎ | జాబితా–బి |
|---|---|
| i) సారాలజీ | a) చేపలు |
| ii) మమ్మాలజీ | b) కప్పలు |
| iii) బాట్రకాలజీ | c) క్షీరదాలు |
| iv) ఇక్తియాలజీ | d) బల్లులు |

ఎ) i-c, ii-a, iii-d, iv-b బి) i-b, ii-a, iii-d, iv-c
సి) i-a, ii-b, iii-c, iv-d డి) i-d, ii-c, iii-b, iv-a

**13.** కింద పేర్కొన్న కాండ రూపాంతరాలను, వాటిని కలిగి ఉండే మొక్కలతో జతపరచండి.

| జాబితా – ఎ | జాబితా – బి |
|---|---|
| i) కొమ్ము | a) ఉల్లి |
| ii) కందం | b) బంగాళదుంప |
| iii) లశునం | c) పసుపు |
| iv) దుంపకాండం | d) చేమగడ్డ |

ఎ) i-b, ii-a, iii-d, iv-c బి) i-c, ii-d, iii-b, iv-a
సి) i-d, ii-c, iii-a, iv-b డి) i-c, ii-d, iii-a, iv-b

**14.** కిందివాటిలో శుష్క ఫలాల రకానికి చెందిన ఫల రకం ఏది?
ఎ) బెర్రీ బి) పోమ్
సి) లెగ్యూమ్ డి) సైకోనస్

**15.** ఘనపదార్థాలుగా ఉన్న విత్తనాలు, కలప లాంటివి తేమను గ్రహించి, వ్యాకోచించడాన్ని కింది ఏ భౌతిక ప్రక్రియగా పేర్కొనవచ్చు?
ఎ) విసరణం బి) నిపానం
సి) ద్రవాభిసరణం డి) అనంత వ్యాపనం

**16.** కిందివాటిలో ఏ శరీర భాగం వ్యక్తి దేహంలోని కండరాలు, కదలికల మధ్య సమన్వయాన్ని సాధించడం ద్వారా ఆ వ్యక్తిలో సమతాస్థితి ఏర్పడేలా చేస్తుంది?
ఎ) అనుమస్తిష్కం బి) మస్తిష్కం
సి) మజ్జాముఖం డి) హృదయం

**17.** తుమ్మడం, దగ్గడం లాంటి సహజమైన ప్రతిచర్యలు కింది ఏ భాగం ఆధీనంలో ఉంటాయి?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) వెన్నెముక డి) మజ్జాముఖం

**18.** మానవుడిలో మొత్తం ఎన్ని నాడులు ఉంటాయి?
ఎ) 12 జతలు బి) 31 జతలు
సి) 43 జతలు డి) 21 జతలు

**19.** కిందివాటిలో గరిష్ఠ సంఖ్యలో దంతాలను కలిగి ఉండే జీవి ఏది?
ఎ) ఎలుకలు బి) అపోసమ్
సి) కుందేలు డి) సింహం

**20.** కీళ్ల భాగాల్లో యూరిక్ ఆమ్లం స్ఫటికాలు పేరుకుపోవడం వల్ల కదలిక సమయంలో బాధ కలుగుతుంది. ఇది దేని లక్షణం?
ఎ) గౌట్ (Gout) బి) స్ప్రెయిన్ (Sprain)
సి) రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ (Rheumatoid Arthritis)
డి) ఆస్టియో మాగ్నటిజమ్

**21.** కోలిప్స్ హార్మోన్ (Collip's hormone) కు మరో పేరేంటి?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) నార్‌ఎడ్రినలిన్ డి) పారాథార్మోన్

**22.** మైటోకాండ్రియాకు సంబంధించి కిందివాటిలో సత్య ప్రవచనాలు ఏవి?
i) మైటోకాండ్రియాలో ATP అనేవి ఏర్పడతాయి
ii) ఇవి బ్యాక్టీరియా కణంలో మీసోసోమ్‌లలో ఉంటాయి.
iii) మైటోకాండ్రియాలో జన్యు పదార్థం కూడా ఉంటుంది.
ఎ) (i) & (ii) మాత్రమే బి) (i) & (iii) మాత్రమే
సి) (ii) & (iii) మాత్రమే డి) (i) & (ii) & (iii)

**23.** కిందివాటిలో జీవ ఎరువుగా ఉపయోగించదగిన జీవి ఏది?
ఎ) అగారికస్ బి) స్పైరోగైరా
సి) వాల్వాక్స్ డి) నాస్టాక్

**24.** మొలకెత్తుతున్న విత్తనాల్లో కిందివాటిలో ఏ చక్కెర రకం కనిపిస్తుంది?
ఎ) గ్లూకోజ్ బి) సుక్రోజ్
సి) మాల్టోజ్ డి) లాక్టోజ్

**25.** కింది అంశాలను సరిగా జత చేయండి:

| జాబితా – ఎ | జాబితా – బి |
|---|---|
| i) ఓట్ | a) పెన్నిసిటం టైఫాయిడెస్ |
| ii) జొన్న | b) ఇలుసైన్ కొరకానా |
| iii) రాగులు | c) సోర్గం వల్గేర్ |
| iv) సజ్జలు | d) అవీనా సటైవా |

ఎ) i-d, ii-c, iii-b, iv-a బి) i-c, ii-d, iii-a, iv-b
సి) i-a, ii-c, iii-d, iv-b డి) i-a, ii-b, iii-c, iv-d

**26.** రైల్వే స్లీపర్‌ల నిర్మాణంలో కింది ఏ మొక్క కలపను ఉపయోగిస్తారు?
ఎ) మామిడి బి) దేవదారు
సి) టేకు డి) చింత

**27.** కిందివాటిలో లివర్ ఫ్లూక్ అనే వ్యాధిని కలిగించే వ్యాధి కారక క్రిమి ఏది?
ఎ) ట్రిపనోసోమా బి) టీనియా
సి) ఫేషియోలా డి) ఉకరేరియా

**28.** కిందివాటిలో 'మిథ్యాకాండం' ఏ మొక్కలో కనిపిస్తుంది?
ఎ) ద్రాక్ష బి) దానిమ్మ సి) మామిడి డి) అరటి

**29.** నేషనల్ బ్రెయిన్ రిసెర్చ్ సెంటర్ (NBRC) ఎక్కడ ఉంది?
ఎ) న్యూదిల్లీ బి) హైదరాబాద్
సి) బెంగళూరు డి) పుణె

**30.** ఉల్లిలో నిర్దిష్టమైన రుచికి, వాసనకు కారణమైన, సల్ఫర్ మూలకాన్ని ఒక అనుఘటకంగా కలిగి ఉన్న పదార్థం ఏది?
ఎ) ఆలిన్ బి) ఆలివిన్
సి) ఆలిమిన్ డి) ఆలిసిన్

**31.** ఏ మొక్కలను ఎక్కువగా పెంచడం వల్ల నేలసారం, భూగర్భ జలం తగ్గిపోతాయి?
ఎ) తుమ్మ బి) సుబాబుల్
సి) యూకలిప్టస్ డి) టేకు

**32.** సోడియం క్లోరైడ్‌ను లేదా ఇతర పదార్థాల ద్వారా సోడియంను ఎక్కువగా తీసుకుంటే కలిగే హాని ఏమిటి?
ఎ) గుండె కవాటాలు దెబ్బతింటాయి
బి) గుండె వేగంగా కొట్టుకుంటుంది
సి) నాడుల పనితీరు మందగిస్తుంది
డి) శ్వాసక్రియలో మార్పు వస్తుంది


రచయిత
కొర్లాం సాయి వెంకటేష్
విషయ నిపుణులు

**33.** సకశేరుక జంతువుల నుంచి మానవుడికి వ్యాపించే వ్యాధులను జూనోసిస్ వ్యాధులు అంటారు. ఇలాంటి వాటికి ఉదాహరణ?
ఎ) రేబిస్, స్వైన్‌ఫ్లూ బి) ప్లేగు, బర్డ్‌ఫ్లూ
సి) ఆంత్రాక్స్, క్రిమియన్ కాంగో హెమరేజిక్ ఫీవర్
డి) పైవన్నీ

**34.** కిందివాటిలో ఏ మొక్కలు ఏకదళ బీజాలకు చెందుతాయి?
ఎ) అందమైన పుష్పాలనిచ్చే ఆర్కిడ్ జాతి మొక్కలు
బి) ఆహారంగా ఉపయోగపడే వరి, గోధుమ, జొన్న లాంటి గడ్డిజాతి మొక్కలు
సి) కొబ్బరి, తాటి, ఈత లాంటి పామ్ ఆకృతి ఉన్న మొక్కలు
డి) పైవన్నీ

**35.** పుష్పంలో ఉన్న రక్షక పత్రావళి సాధారణంగా ఫలదీకరణ తర్వాత రాలిపోతుంది. కానీ కింది ఏ ఫలంలో రక్షక పత్రావళి ఫలంతోపాటు పెరుగుతుంది?
ఎ) దోస బి) వంకాయ
సి) టొమాటో డి) చిక్కుడు

**36.** కొబ్బరికాయలో ఏ భాగాన్ని మనం ఆహారంగా ఉపయోగించుకుంటాం?
ఎ) మధ్యఫల కవచం బి) అంతరఫల కవచం
సి) అంకురచ్ఛదం డి) బీజదళాలు

**37.** ఫ్లోరోసిస్ వల్ల కాకుండా కింది ఏ సూక్ష్మ జీవ నాశకాన్ని అధికంగా తీసుకోవడం వల్ల దంతాల రంగు మారుతుంది?
ఎ) పెన్సిలిన్ బి) స్ట్రెప్టోమైసిన్
సి) గ్రిసోఫల్విన్ డి) టెట్రాసైక్లిన్

**38.** ఏ నూనెలో ఉండే ఆల్కలాయిడ్ మానవుడికి హాని చేస్తుంది?
ఎ) ఆవ నూనె బి) ఆర్జిమోన్ నూనె
సి) కుసుమ నూనె డి) నువ్వుల నూనె

**39.** వాయుగత శాఖలు ఉండి, నేలను తాకినప్పుడు వేర్లను ఉత్పత్తి చేసే మొక్కలను ఏమని పిలుస్తారు?
ఎ) రన్నర్‌లు బి) స్టోలన్‌లు
సి) సక్కర్‌లు డి) స్ట్రాగర్లు

**40.** కింది ఏ జీవులకు కనురెప్పలు ఉండవు?
ఎ) మాంసాహార క్షీరదాలు బి) శాఖాహార క్షీరదాలు
సి) పాములు డి) చింపాంజీలు

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–ఎ | 9–ఎ | 17–డి | 25–ఎ | 33–డి |
| 2–బి | 10–బి | 18–సి | 26–బి | 34–డి |
| 3–సి | 11–సి | 19–బి | 27–సి | 35–బి |
| 4–డి | 12–డి | 20–ఎ | 28–డి | 36–సి |
| 5–ఎ | 13–డి | 21–డి | 29–ఎ | 37–డి |
| 6–బి | 14–సి | 22–బి | 30–డి | 38–బి |
| 7–సి | 15–బి | 23–డి | 31–సి | 39–బి |
| 8–డి | 16–ఎ | 24–సి | 32–బి | 40–సి. |